# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయండి



బీఆర్ఎస్‌లో చేరిన శేరిపల్లి కాంగ్రెస్ యువ నాయకులు

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

వర్గల్, నవంబర్ 16 : మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.నగేశ్, ఎం,రాజు, బి.శ్రీకాంత్, ఎం.కనకయ్య, జి.నవీన్, జి.సాయిబాబు, శివకుమార్, ఏలేందర్, నరేశ్, మహేశ్, స్వామి గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల కవ్వింపు చర్యలు

మిరుదొడ్డి, నవంబర్ 16 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండలంలోని కాసులాబాద్ గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు కొత్త పృథ్వీకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాసులాబాద్‌లో ఫరూఖ్ హుస్సేన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న క్రమంలో బీజేపీ నాయకులు అక్కడి వచ్చి జై బీజేపీ, జై రఘునన్న అంటూ నినాదాలు చేశారు. అక్కడే ఉన్న మిరుదొడ్డి ఎస్సై వై.నరేశ్ మీరు ఇక్కడి నుంచి బీజేపీ నాయకులు వెళ్లాలని సూచించినా వారు వినకుండా నినాదాలు చేశారు. ఫరూఖ్‌హుస్సేన్ ప్రసంగం ముగిసిన తర్వాత గాంధీ విగ్రహం వద్ద నుంచి బీఆర్ఎస్ ర్యాలీ వెళ్లకుండా బీజేపీ నాయకులు అడ్డుగా నిలవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువురిని సముదాయించారు. బీజేపీ నాయకుల తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు రాయపోల్‌లో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో

రాయపోల్, నవంబర్ 16 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నేడు రాయపోల్ మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు రోడ్‌షో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు రాయపోల్ మండల కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు రోడ్డు షో ప్రారంభంకానుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

రాయపోల్, నవంబర్ 16 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని దౌల్తాబాద్ ఎస్సై చైతన్యరెడ్డి సూచించారు. గురువారం దౌల్తాబాద్ మోడల్ స్కూల్‌లో ర్యాగింగ్, బ్యాడ్.. గుడ్ టచ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే చెప్పొద్దన్నారు. సెల్‌ఫోన్లు వాడకుండా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలన్నారు. బాల్యవివాహాలు చేసుకొని బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. మహిళలు, అమ్మాయిల రక్షణకు షీ టీం అండగా ఉంటుందని, ఏదైనా సమస్య ఉంటే షీటీం 87126673443 నంబర్‌కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ, గజ్వేల్ షీటీం బృందం పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై చైతన్యరెడ్డి

కొండపాక : మర్పడగలో కుండలు చేస్తూ ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాయకులు





దుద్దెడలో ప్రచారం చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 16 : గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని భారత జాగృతి సమితి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబాగౌడ్ ప్రజలను కోరారు. గురువారం కొండపాక మండలం మర్పడగ, వెలికట్ట, బందారం, సిరిసినగండ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని పదేండ్లలో వేల కోట్లు వెచ్చించి అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఆంధ్ర నాయకులు ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ ముసుగులో బీఆర్ఎస్‌ను ఓడించే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ పాలనలో పచ్చబడ్డ తెలంగాణను మళ్లీ దొచుకునేందుకు కుట్రలు చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కుక్కలు చింపిన విస్తరిగా మారుతుందన్నారు. గతంలో 60 ఏండ్లు పాలించిన ప్రతిపక్షాలు తెలంగాణను ఎందుకు అభివృద్ధి చేయలేదో చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, మర్పడగ సర్పంచ్ రజితారాజిరెడ్డి, ఎంపీటీసీ పత్తి అంజనేయులు, నాయకులు నర్రా జైపాల్‌రెడ్డి, బొద్దుల కనకయ్య, మంచాల శ్రీనివాస్, అనంతుల పద్మానరేందర్, బడెకోలు నర్సింహులు, మల్లమారి రవీందర్, పాతకోటి లింగం, సున్నం భాస్కర్, పల్లె బాబు, రంజిత్‌గౌడ్, కనకయ్య పాల్గొన్నారు.

**దుద్దెడలో మైనార్టీ నాయకుల ప్రచారం..**

సీఎం కేసీఆర్‌కు మద్దతుగా కొండపాక మండలం దుద్దెడలో గజ్వేల్ మైనార్టీ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో మైనార్టీ సంఘం అధ్యక్షులు, ముస్లిం మదర్సా చైర్మన్ హైదర్‌పటేల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వసీం ఖాన్, మాజీ ఉపసర్పంచులు జహీర్, షరీఫ్, నాయకులు జకీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలం లకుడారంలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించడమే కాకుండా గోదావరి జలాలు తీసుకువచ్చి రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎల్లు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు లంబ మైసయ్య, కరుణాకర్‌రెడ్డి, ఈగ స్వామి, ఎలా కిష్టయ్య, రాచకొండ భిక్షపతి, మలుగు స్వామి, మారపాక శివ, కానుగుల నరేశ్, కొత్త బాలకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



లకుడారంలో ప్రచారం చేస్తున్న దేవీరవీందర్



గజ్వేల్ : బెజుగామలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి

గజ్వేల్, నవంబర్ 16 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని బెజుగామలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ప్రజలు దీవించాలని కోరారు. కేసీఆర్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలన్నారు. తొమ్మిదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, మండల సమన్వయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, చిన్నమల్లయ్య, సర్పంచ్ అండాలమ్మాసత్తయ్య, ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాయిలు, నాయకులు మధుసూదన్‌రెడ్డి, స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

మర్కూక్, నవంబర్ 16 : బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కరుణాకర్‌రెడ్డి, నర్సన్నపేట లో జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం మాట్లాడుతూ గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ ప్రాతినిథ్యం వహించడం మన అదృష్టమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నర్సన్నపేట సర్పంచ్ మాధవీరాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్కూక్‌లో ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

## జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వర్గల్/గజ్వేల్ అర్బన్, నవంబర్ 16 : వర్గల్ మండలం మాదారంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 8,2, 3,4, 7వ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కేసీఆర్‌కు ఓటు వేయాలని కోరారు. 8వ వార్డులో బూత్ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి పోచయ్య, 2వ వార్డులో ఏఎంసీ డైరెక్టర్ శీలసారం ప్రవీన్, 7వ వార్డులో కౌన్సిలర్ శ్రీనివాస్, 3,4వ వార్డుల్లో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



వర్గల్ : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



గజ్వేల్ అర్బన్ : 8వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు